


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ శనివారం 17-08-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 215 పేజీలు : 4 వెల : రూ 2-00

PUBLISHED : NIZAMABAD SATURDAY 17 AUGUST 2024 EDITOR : BYAGAL SRINIVAS VOLUME : 06 ISSUE : 215 PAGES : 4 Rs : 2.00

## బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో హుండీలను దొంగలించిన దుండగులు

బాసర,బాసర శ్రీ జ్ఞాన సరస్వతి పుణ్యక్షేత్రంలో హుండీలను దుండగులు దొంగిలించారు. సెక్యూరిటీ సీసీ కెమెరాలు వైఫల్యమే దీనికి ప్రధాన కారణం బాసర గ్రామస్తులు అంటున్నారు. సెక్యూరిటీ వాళ్ళు లేకపోవడం సీసీ కెమెరాలు పనిచేయడం లేదన్న విషయాన్ని దొంగలు గ్రహించడంతో వారు రెచ్చిపోతున్నారు. నిత్యం భక్తులతో కిటకిటలాడే బాసర పుణ్యక్షేత్రంలో ఇలా దొంగలు పడడం ఎంత దౌర్భాగ్యమైన స్థితిలో సెక్యూరిటీ గార్డ్స్ సిసి కెమెరా ఉన్నాయో మనకు తెలుస్తుంది. ఇదే విషయం గ్రామస్తులందరూ ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ధర్నా నిర్వహించారు.

## వాజ్‌పేయికి నివాళులర్పించిన ప్రధాని మోడీ

### నివాళులర్పించిన ప్రముఖులు



న్యూఢిల్లీ,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని 2018 ఆగస్ట్ 16న దేశం కోల్పోయింది. అటల్ జీ ఆరవ వర్ధంతి. ఈ సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని సాధ్వీ అటల్ వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయికి నివాళులర్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వచ్చారు. ఈ సందర్భంగా భారతరత్న వాజ్‌పేయి చిత్రపటానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు కేంద్ర మంత్రులు, అధికార నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ) భాగస్వామ్యానికి చెందిన నేతలు కూడా వాజ్‌పేయికి నివాళులర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిని స్మరించుకుంటూ ప్రధాని మోదీ సోషల్ మీడియా హ్యాండిల్‌లో రాశారు.. తన జీవితమంతా దేశసేవకే అంకితం చేశారు. భారతదేశం గురించి అతని కలను నెరవేర్చడానికి మేము నిరంతరం పని చేస్తూనే ఉంటాము. దీనితో పాటు నివాళి కార్యక్రమానికి సంబంధించిన కొన్ని చిత్రాలను కూడా ప్రధాని పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ప్రార్థనా సమావేశం కూడా ఏర్పాటు చేశారు. 2018లో ఈ రోజున ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో దీర్ఘకాల అనారోగ్యంతో మరణించారు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన కృషికి లెక్కలేనంత మంది ప్రజలు ఆయనను గుర్తుంచుకుంటారు. ఈ సందర్భంగా హెూంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. దేశంలో రాజకీయ స్వచ్ఛత, దేశ ప్రయోజనాల పట్ల విధేయత, సిద్ధాంతాల పట్ల దృఢత్వం ప్రశ్న వచ్చినప్పుడల్లా వాజ్‌పేయిని తప్పకుండా గుర్తుంచుకుంటారని అన్నారు. ఒకవైపు బీజేపీ స్థాపన ద్వారా వాజ్‌పేయి జాతీయ ప్రయోజనాలను ప్రచారం చేశారని, మరోవైపు ప్రధానిగా దేశాన్ని వ్యూహాత్మకంగా, ఆర్థికంగా బలోపేతం చేశారని అన్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని అటల్ జీ వర్ధంతి సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కోట్లాది మంది భాజపా కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని అభివర్ణిస్తూ, 'నైపుణ్యం కలిగిన ఆర్గనైజర్‌గా ఆయన పనిచేశారు. భావజాలం, సూత్రాల ఆధారంగా, అటల్ జీ జీవితం ఎల్లప్పుడూ జాతికి అంకితం చేయబడింది. ఈ రోజు ఆయన స్మారక దినం, అతనికి అనేక నివాళులు.' అంటూ రాసుకొచ్చారు. వాజ్‌పేయికి నివాళులర్పించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, 'రాజకీయవేత్తగా, డైనమిక్ కవిగా, రచయితగా అటల్ జీ వివిధ రంగాల్లో తన వంతు సహకారం అందించారు.' అని బిర్లా అన్నారు భారతదేశం ఒక భూభాగం కాదని, సజీవ దేశం అని, దేశం, సమాజం కోసం ఆయన చేసిన అంకితభావం మనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పేవారు. భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా వాజ్‌పేయిని భారత రాజకీయాలకు 'అజాతశాస్త్రి' అని అభివర్ణించారు. సేవ, సుపరిపాలనకు బలమైన పునాది వేయడంతో పాటు, పోఖ్రాన్ అణు పరీక్ష ద్వారా భారతదేశం అపారమైన సామర్థ్యాన్ని యావత్ ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. వాజ్‌పేయికి 2015లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్న లభించింది. భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుల్లో వాజ్‌పేయి ఒకరు. అతను మూడుసార్లు దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు, అతని మొదటి పదవీకాలం 1996లో కేవలం 13 రోజులు మాత్రమే. దీని తర్వాత, అతను 1998లో మళ్లీ ప్రధానమంత్రి అయ్యాడు. 13 నెలల పాటు ఈ పదవిలో ఉన్నారు. 1999 సంవత్సరంలో అతను మూడవసారి దేశానికి ప్రధానమంత్రి అయ్యాడు. ప్రధానమంత్రిగా తన పదవీకాలాన్ని పూర్తి చేసిన మొదటి కాంగ్రెసేతర నాయకుడు వాజ్ పేయ్.

## మోగిన ఎన్నికల నగారా..

### జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల




దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. హర్యానా, జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్ విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 90 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఇక హర్యానా అసెంబ్లీకి ఒకే దశలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. మొత్తం 90 స్థానాలకు అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 4న ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. ఈ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. '2024 లోక్‌సభ ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ. ఆ ఎన్నికలు విజయవంతంగా, శాంతియుతంగా పూర్తయ్యాయి. దేశవ్యాప్తంగా యువత మొదలుకుని వృద్ధుల వరకు భారీ సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముఖ్యంగా జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో అక్కడి ఓటర్లు ఎంతో చైతన్యం చూపించారు. ఈసారి వారు హింసను పక్కనపెట్టి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకే మొగ్గు చూపారు' అని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని రాజీవ్ కుమార్ తెలిపారు. 'జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో 74 జనరల్, ఎస్సీ-7, ఎస్టీ-9. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 87.09 లక్షల మంది (జులై 25 నాటికి) ఓటర్లు ఉంటారు. ఇందులో 44.46 లక్షల మంది పురుషులు కాగా, 42.62 లక్షల మంది మహిళా ఓటర్లు. ఇక 3.71 లక్షల మంది మొదటి సారి ఓటర్లు, 20.7 లక్షల మంది యువ ఓటర్లు' అని రాజీవ్ కుమార్ వివరించారు.

## బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యం

### విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి
### కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుంది
### రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారు
### సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## తెలంగాణ పెట్టుబడులకు అనుకూలం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





న్యూఢిల్లీ,ఆగస్టు16:తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా పెట్టుబడులకు అనుకూలమైన కొత్త విధానాల పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన సహకారాన్నిఅందిస్తామని యాంగ్ లియూ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్సకన్ చైర్మన్ యంగ్ లియూ ను శుక్రవారం ఆయనను కలిసిన సందర్భంలో ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీగా ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పారిశ్రామిక అనుకూల విధా నానికి హైదరాబాద్ వస్తుందని యాంగ్ లియూ తెలిపారు. సమావేశంలో మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఇటీవల ముఖ్యమంత్రి బృందం విజయవంతంగా చేపట్టిన అమెరికా, దక్షిణ కొరియా పర్యటన, రాబట్టిన పెట్టుబడులు, తెలంగాణపై అంతర్జాతీయంగా నెలకొన్న ఆసక్తుల వివరాలను కూడా మంత్రి శ్రీధర్ బాబు యాంగ్ లియూ కు తెలియజేశారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు ఊత మిచ్చేలా పెట్టుబడులకు అనుకూల మైన కొత్త విధానాలు అమలు చేస్తామని అన్నారు. హైదరాబాద్ శివారులో ఫ్యూచర్ సిటీ నిర్మాణావుతుందన్నారు.

## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు. ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %గూాం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడుతుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం

### తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించింది
### బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

హైదరాబాద్,ఆగస్ట్16 బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీ లో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయి లో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడ్డగోలుగా కూలగొట్టి అధికారం వారికి ఎవరు ఇచ్చారన్నారు. పరిధిలో ఉన్న భూములు ప్రభుత్వ భూములు కాదు.. అవి రైతులవి అన్నారు. అప్పట్లో ఎందుకు నిర్మాణాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఇక పై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దన్నారు. %ా==% లోపల ప్రాంతాల విలీనం అనేది ఏదో గీతలు గీసినట్టు ఉండకూడదు%ొ% అన్ని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ గ్రాఫ్ ఏమీ పడిపోలేదు%ొ% ఒక్కో సారి ఒక్కోలా ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు పై నాకు ఎలాంటి సమాచారం లేదు%ొ% పార్టీ చూసుకుంటుందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయం లో గతం లో కేటీఆర్ మాట్లాడినట్టే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులు అనేది తప్పన్నారు. లోకల్ వారిని ప్రోత్సహించాలన్నారు.

## జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న ఉగ్రవాద కేసులు

### ఉగ్రవాదులతో పోరాడేందుకు 'స్పెషల్ 19' టీమ్

న్యూఢిల్లీ,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాద కేసులు పెరుగుతున్నాయి. గత 78 రోజుల్లో లోయలో 11 దాడులు జరిగాయి. ఆ తర్వాత భద్రతా దళాలు మోహరించి ప్రతి కదలికపై నిఘా ఉంచాయి. దీని కారణంగా ఉగ్రవాదులకు ముప్పుగా మారనున్న ఉగ్రవాదాన్ని నియంత్రించేందుకు 'స్పెషల్ 19' బృందాన్ని రంగంలోకి దించారు. జమ్మూలోని 8 తీవ్రవాద ప్రభావిత జిల్లాల్లో కౌంటర్ టెర్రర్ యూనిట్లను ఏర్పాటు చేశారు. ఒక్కో డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డిప్యూటీ ఎస్పీ) నేతృత్వంలోని ఈ ప్రత్యేక బృందాలు ఎనిమిది జిల్లాల్లో వ్యూహాత్మకంగా మోహరించబడ్డాయి. ఉధంపూర్, కతువా, రియాసి, దోడా, కిష్త్వార్, రాంబన్, రాజౌరి, టెయిల్స్‌తో సహా ఈ బృందాలను మోహరించారు. ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో తీవ్రవాద సంఘటనలు నమోదైన పిర్ పంజాల్, చీనాబ్ పర్వత శ్రేణులు వంటి అత్యంత సున్నితమైన ప్రదేశాలు ఉన్నాయి. ఈ కొత్త యూనిట్ల పరిధిలోకి వచ్చే నిర్దిష్ట ప్రాంతాలు: ఉధంపూర్ జిల్లా: లాటి, పంచారి, కథువా జిల్లా: మల్హార్, బని, రియాసీ జిల్లా: పౌని/రాన్సూ, మహెూర్/చస్సానా, గులాబ్‌ఘర్, పసానా, దోడా జిల్లా: దేసా/కస్తిగర్, అసర్ కిష్త్వార్ జిల్లా: దచాన్, ద్రబ్షల్లా, రాంబన్ జిల్లా: రామ్సు, చంద్రకోట్/బటోటే, సంగల్దాన్/ధరంకుండ్, రాజౌరి జిల్లా: కలకోట్, పూంచ్ జిల్లా: బఫ్లియాజ్/బెహ్రాంగల్లా, మండి/లోరాన్ గుర్సాయి. ఈ బృందాలు ఇతర భద్రతా దళాలతో సమన్వయంతో పని చేస్తాయి. ప్రధానంగా ఉగ్రవాదాన్ని నిరోధించడానికి పనిచేస్తాయి. వారు తమ అధికార పరిధిలో సాధారణ నేరాలను కూడా డీల్ చేస్తారు. తాజా ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి, ఆ ప్రాంత భద్రతను పరిష్కరించేందుకు ఈ బృందాలు ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో పెరుగుతున్న దుర్మార్గపు దాడుల కారణంగా.. ఆగస్టు 14 న, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఢిల్లీలో సమావేశాన్ని పిలిచి, ఈ దాడులను ఆపడానికి మార్గాలను చర్చించారు. ఇంతలో దోడాలో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎన్‌కౌంటర్ కొనసాగింది. ఇందులో ఒక సైనికుడు వీరమరణం పొందాడు. అయితే, దేశాన్ని రక్షించేందుకు సైనికులు తమ ప్రాణాలను త్యాగం చేస్తుంటే, వారు నిరంతరం ఉగ్రవాదుల దుష్ట ప్రయత్నాలను తిప్పికొడుతూ, పూర్తి ధైర్యంతో పోరాడుతున్నారు.

# సంపాదకీయం

శనివారం 17-08-2024

## దేశ సమస్యలపై చిత్తశుద్ధి ఏదీ !

దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ప్రధానికి అవగాహన లేనట్లుగా ఉంది. లేదా..కావాలనే వాటిని పట్టించుకోవడం లేదా.. అన్నది అర్థం కావడం లేదు. ప్రధాని మోడీ ఎర్రకోట వేదికగా చేసిన ప్రకటనలపై విమర్శలు ఎలా ఉన్నా.....దేశాన్ని పట్టి పీడిస్తున్న సమస్యలపై ప్రధాని మోడీ ఎక్కడా తన ప్రసంగంలో ప్రకటించలేదు. ఇంట్లో ఈగల మోత ..బయట పల్లకి మోత అన్న చందంగా మోడీ తీరు ఉంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించరు. ప్రస్తావించరు. చెబితే వినరు అన్న చందంగా మోడీ పదేళ్ళ పాలన సాగింది. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై ప్రస్తావనా లేదు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని తెలిపారు. ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు. మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు. ఇవన్నీ వినడానికి బాగానే ఉన్నాయి. లక్ష్యం ఉండాల్సిందే. కానీ గత పదేళ్ల కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు ఏ మాత్రం పెరిగింది..కొనుగోలు శక్తి పెరిగిందా లేదా అన్న చర్చ చేయడం లేదు. దళితులు, పీడితులు, ఆదివాసీలు గౌరవంగా బతకాలని, వోకల్ ఫర్ లోకల్ అనేది ప్రభుత్వ వ్యూహమని, వోకల్ ఫర్ లోకల్ నినాదం ఆర్థిక వ్యవస్థలో మార్పు తెచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఉత్తరాదిలో అతలాకుతలం చేసిన వరదలు, కొండచరియలు విరిగి పోవడం, మణిపూర్‌లో ఊచకోతలు, ధరల పెరుగుదల,నిరుద్యోగం, ఆర్థికమాంద్యం కోసం తీసుకునే చర్యల గురించి ప్రస్తావించ లేదు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి ప్రధాని మోదీ ఏటా మాట్లాడుతూ ప్రస్తావించిన అంశాలు ఏవీ అమలు కావడంలేదు. ఇప్పుడు కొత్తగా మరో 25 ఏళ్ల దార్శనికత గురించి చెబితే ప్రజలు నమ్ముతారా అన్నది ఆలోచించడం లేదు. ధరల పెరుగుదల, రూపాయి పతనం, నిరుద్యోగం, ఆర్థిక మాంద్యం ఇప్పుడు దేశాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. దేశ ఆర్థికవ్యవస్థ దెబ్బతింటోందన్న ఆర్థిక నిపుణుల హెచ్చరికలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక కావాలి. ప్రధాని మోడీ ఈ విషయాలపై ఎక్కడా మాట్లాడడం లేదు. ఎర్రకోట ప్రసంగంలోనూ వీటి గురించి ప్రస్తావించలేదు. వీటిని ఎలా అధిగమించ బోతున్నారో కూడా చెప్పడంలేదు. గతంలో చెప్పిన వాగ్దానాలేవీ అమలుకాలేదు. తన ప్రభుత్వం సాధించిన విజయాలను,చేపట్టిన సంక్షేమ పథకాలను, సంస్కరణలను ఎంతగొప్పగా చెప్పినా పొయ్యిలో పిల్లి లేవని కుటుంబాలు కోకొల్లలు. ఇన్ని చెప్పిన ప్రధాని మోడీ మన రూపాయికి శస్త్రచికిత్స చేసే విషయాన్ని మరచి పోయారు. రూపాయి రోజురోజుకూ చిక్కి శల్యమవుతున్నా ప్రస్తావించడంలేదు. రూపాయి విలువ పెరగ లేదు సరికదా మరింత దిగజారుతున్నా పట్టుకుని నిలపాలన్న తపన కానరావడం లేదు. కనీసం దానిని తాను అధికారం చేపట్టిన నాటి స్థాయికి తీసుకుని వద్దామన్న ప్రయత్నం కూడా చేయడం లేదు. ఈ మాంద్యాన్ని గమనించి అడుగులు వేద్దామన్న చిత్తశుద్ధి కానరావడం లేదు.అందుకే మోడీ ఎర్రకోట ప్రసంగం పై ఎక్కడా ఆసక్తి గానీ, ఆయన పిలుపుపై స్పందన గానీ కానరావడం లేదు. ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు, విదేశాల నుంచి నల్లధనాన్ని వెనక్కి రప్పించడం వంటి తొలినాళ్ల హామీలను ఇప్పుడు ఎక్కడా ప్రస్తావించడం లేదు. దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగంపైనా ప్రధాని పెదవి విప్పడంలేదు. ఇలా సమస్యలు వెన్నాడుతున్నా.. ప్రజలను పట్టించుకోకుండా మరోమారు ఓటేశారు. ఓ రకంగా సుతిమెత్తగా హెచ్చరించారు. సీట్ల సంఖ్య తగ్గించి తమ ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. అయినా ఆయన ఆలోచన ధోరణి మారడం లేదు. వంచనలతో పాలన చేయలేమని మోడీతో పాటు,రాష్ట్రాల సిఎంలు కూడా గుర్తించాలి. నిరుద్యోగం,ద్రవ్యోల్బణం, జీఎస్టీలతో నిలువుదోపిడి చేస్తున్న తీరుపై స్పష్టత లేకుండా ఎంతకాలం మోసం చేస్తారు. అచ్ఛేదిన్ వాగ్దానం చేసి మరచిపోతే ఎలా అన్నది మోడీ గుర్తు చేసుకోవాలి. పాలకులు తాముచేసిన వాగ్దానాలపై కసరత్తు చేయకుండా మరింతగా ప్రజలను మభ్యపెడుతూ పోతే ఎలా అన్నది మననం చేసుకోవాలి. సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.. అమృత్ కాల్, ఆజాదీకా అమృత్ మహోత్సవం ఇలా నినాదాలతో ప్రజల కడుపులు నిండవని గుర్తించాలి. అందుకేనేమో కొత్తగా వికసిత భారత్ లక్ష్యాన్ని ప్రకటించారు. 2047 నాటికి వికసిత భారత్ కావాలన్న ఆకాంక్షను తెలియ చేశారు. ఇలా ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టడం వల్ల దేశం పురోగమించదని గుర్తించడం లేదు. అవరోధాలను, అవకాశాలను పారదర్శకంగా చర్చించి, భవిష్యత్ మార్గాన్ని సూచించడం విజ్ఞత అవుతుంది. కానీ సమస్యలను ముందు పెట్టుకుని వాటిని లేనట్లుగా చూపడం మోసం అవుతుంది. దేశ ఆర్థిక పరిస్థితి గతంలో ఓమారు దిగజారిన వేళ అప్పట్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి నరసింహారావు నడుం బిగించి చక్కదిద్ది, ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. పడిపోతున్న రూపాయిని పట్టుకుని లేపారు. విదేశీమారక నిల్వలను నిలబెట్టారు. ఇప్పుడలాంటి చొరవ కానీ, దక్షత కానీ పాలకులుకు లేకుండా పోయింది. అనుత్పాదక రంగాలకు నిధులను వేలం వెర్రిగా ఖర్చు చేస్తూ పోవడం, దిగుమతులు పెంచడం వంటి చర్యలు దేశీయంగా ఆర్థికరంగాన్ని దెబ్బతీస్తూ వస్తోంది. ఉచిత పథకాలకు మంగళం పాడాల్సింది పోయి వాటిని పెంచుతున్నారు. ఈ విషయంలో రాష్ట్రాలు విచ్చలవిడిగా నిధులను దుర్వినియోగం చేస్తున్నాయి. దీనిని అర్థం చేసుకోని పాలకుల కారణంగా ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోంది. ఇలాగే ఎపి, తెలంగాణలు దారుణంగా ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయాయి. అయినా ఉచిత పథకాలను మానడం లేదు. పన్నులు వేయడం లేదంటూనే పరోక్షంగా పన్నులు వసూళ్లు చేస్తున్నారు. తాజాగా మరోమారు ఇలాంటి భయాలు వస్తున్న వేళ కేంద్రం దిద్దుబాటు చర్యలు పూనుకోకుండా నినాదాలకే పరిమితం కావడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం కాక మరోటి కాదు. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం ఎక్కువ మొత్తాలను పొదుపు చేసి, ఆ నిధులను పెట్టుబడులుగా ఉపయోగించి, వస్తుసేవల ఉత్పత్తినీ, ఎగుమతులనూ వృద్ధి చేసినప్పుడు మాత్రమే

# కల్లు దుకాణం పై 100 కు ఫిర్యాదు ...



నిజామాబాద్, ఆగస్టు 16(లోకంతీరు):నిజమాబాద్ నగరం లోని మూడవ డిపోకు చెందిన గాయత్రి నగర్ కల్లు బట్టి నిర్వాహకుడు రాజగోపాల్ గౌడ్ 100 కు ఫిర్యాదు చేశారు గత మూడు సంవత్సరాలనుండి ఈ దుకాణంను రాజ్ గోపాల్ గౌడ్ నిర్వహిస్తున్నాడు వారం రోజుల క్రితం ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ ,కలెక్టర్లకు కలిసి మూడవ కల్లు సొసైటీ నిజమాబాద్ లోకల్ వారికి గీత కార్మికులుగా అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందచేసినందుకు తన వద్ద నుండి కల్లు దుకాణంను దౌర్జన్యంగా కల్లు అమ్ముతున్న వ్యక్తిని బయటకు నెట్టివేసి గౌడ కులం కానీ వ్యక్తిని కౌంటర్



పై కూర్చే పెట్టాడని, అక్రమంగా వేరే వ్యక్తులు దుకాణంలో దౌర్జన్యంపై రాజ్ గోపాల్ గౌడ్ 100 ఫిర్యాదు చేయడంతో పోలీస్లు వచ్చి దుకాణం ను బంద్ చేయించారు, ఈ మూడవ డిపోలో కనీసం మాట్లాడే హక్కు లేదని ప్రశ్నించినవారిని కులం కట్టు బాటు అని బయటకు పంపి0చివేస్తూన్నారని, కులం పెద్ద మనుషులు కొందరు కూర్చుని కులంను దాటి బయటికి వెళ్లినందుకు నీకు 6 నెలల వరకు బహిష్కరించారని ,తనకు ఎలాంటి



ముందస్తు సమాచారం లేకుండా దుకాణం లాక్కున్నారని అతనూ ఉపాధి కోల్పోయను ఆవేదన చెందారు

# సీఎం రిలీఫ్ ఫౌండ్ చెక్కుల పంపిణి










రామారెడ్డి ఆగస్టు 16 (లోకం తీరు)రామారెడ్డి మండలం అన్నారం గ్రామ రైతు వేదిక లో కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే కాటిపల్లి వేంకటరమణ రెడ్డిఅన్నారం గ్రామ క్లస్టర్ గ్రామ బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను. పంపిణి చేశారు.మద్దికుంట. గ్రామ లబ్ధిదారులు.గుండే బోయిన. స్వామి. 60000.వెల రూపాయల చెక్కు,జూపల్లి బుచ్చి రెడ్డి. 60000.వేల చెక్కుమైసి.లక్ష్మి11000.వేలరూపాయలు చెక్కులనుఎమ్మెల్యే అందజేసినారు. లబ్ధిదారులు. ఎమ్మెల్యే కు. కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, ఆయా గ్రామాల కార్యకర్తలు లబ్ధిదారుల తో పాటు మద్దుకుంట గ్రామ బీజేపీ గ్రామ అధ్యక్షులు ముత్యాల రాజు, కుమ్మరి రాజశేఖర్, బీజేపీ నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా

### దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం
### రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య

ముంబై,ఆగస్టు16 : రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావసరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ధి సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది. ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి. కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షితమైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు. అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది.భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ, సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.

## ఈవీఎం గోదాంలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





కామారెడ్డి జిల్లా అగస్టు 16 లోకంతీరు కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెండు ఈవీఎం గోదాములను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఈవీఎం గోదాం తాళాలను తీయించారు. గోదాంలో ఉన్న చెడిపోయిన ఈవీఎంలను పరిశీలించారు. ఈవిఎంలకు సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఈవీఎంలను ఈసీఎల్,బెంగళూరు,బెంక్,బిహెచ్ఎల్‌కంపెనీలకు పంపుతామని ఎన్నికల విభాగం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానికసంస్థలఅదనపుకలెక్టర్శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు రఘునాథరావు, ప్రభాకర్, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, ప్రియదర్శిని, రాజకీయ పార్టీల ప్రతినిధులు నిరంజన్, కాసిం, తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల ఋణ మాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు



కామారెడ్డి జిల్లా రాజంపేట ఆగస్టు 16 లోకంతీరుతెలంగాణ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం మూడవ విడత రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం పట్ల రైతుల్లో ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ నెరవేరిందని రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు అంకం కృష్ణా రావు పేర్కొన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజల సంక్షేమం కోరుతుందన్నారు.

## సి ఎం రేవంత్ రెడ్డి కు రైతుల కృతజ్ఞతలు

బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 16 ( లోకంతీరు )తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసినందుకు ఈరోజు నాగపూర్ రైతన్నలు బాల్కొండ ఎక్స్ రోడ్ నుండి ర్యాలీగా వెళ్లి బాల్కొండ మండల తాసిల్దార్ శ్రీధర్,వ్యవసాయ అధికారి రేష్మ కృతజ్ఞత తీర్మానం లెటర్ ను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగపూర్ రైతు సోదరులు పాల్గొన్నారు.

## చతుర్విధ ఫల పురుషార్థాలు ( చింతన )

తిరుమల,ఆగస్ట్16 : చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ మోక్షప్రాప్తి పొందమని చెప్పింది. విజయం సాధించడానికి పట్టుదల అవసరమే కాని అది మొండిపట్టుదల కాకూడదు. సాహసం అవసరమే కాని దుస్సాహసం కారాదు. ఆలోచన అవసరమే, దురాలోచనగా మారకూడదు. అవసరమైన చోట అణకువ, వినయం, విధేయత, మౌనం కూడా ఆయుధాలుగా మారాల్సి వస్తుంది. మూర్ఖుల సభలో ఒకేఒక పండితుడు న్నప్పుడు, అతడు మౌనంగా ఉండటమే సమంజసం. ఒకవేళ ఏదైనా మాట్లాడినా, మూర్ఖులు లెక్కచేయక పోగా అవమానిస్తారు, అవహేళన చేస్తారు.

# ఈ ఎన్నికల్లో మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలుస్తాం : హర్యానా కాంగ్రెస్




న్యూఢిల్లీ: : జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌తోపాటే హర్యానా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను కూడా కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం హర్యానాలో అక్టోబర్ 1న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరగనుంది. అక్టోబర్ 4న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తాము ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించాయి. రెండు పార్టీలు కూడా గెలుపు తమదంటే తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. హర్యానా కాంగ్రెస్ చీఫ్ ఉదయ్ భాన్ మాట్లాడుతూ.. ఈసీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో తాము మూడింట రెండొంతుల మెజారిటీతో గెలువబోతున్నామని చెప్పారు.

# జమ్ము కశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం : ఫరూక్ అబ్దుల్లా




న్యూఢిల్లీ: దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. హర్యానా, జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ షెడ్యూల్ విడుదల చేశారు. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం మూడు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు ఈసీ ప్రకటించింది. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 90 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. ఇక జమ్ము కశ్మీర్‌లో ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించడంపై నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ఎన్నికలు నిర్వహిస్తారని తాను ఆశిస్తున్నానని, రాష్ట్రంలో ప్రభుత్వం కొలువుతీరి సంవత్సరాలు గడిచిపోయాయని వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు ఎన్నికవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఎన్నికల్లో ఒంటరి పోరుకే ఇప్పటివరకూ మొగ్గుచూపిందని, అయితే ఇతర పార్టీలు ఏం నిర్ణయం తీసుకుంటాయనేది తనకు తెలియదని చెప్పారు. తాను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. జమ్ము కశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఫరూక్ అబ్దుల్లా ఆశాభావం వ్యక్తం చేశారు.

# కోల్‌కతా ఆసుపత్రి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన టీఎంసీ నేత.. పార్టీ పదవి నుంచి తొలగింపు

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) సొంత పార్టీ నేతపై చర్యలు చేపట్టింది. ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం జరిగిన కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌పై గతంలో వచ్చిన ఫిర్యాదులను టీఎంసీ నేత శాంతాను సేన్ ఎత్తిచూపారు. ఈ నేపథ్యంలో పార్టీ అధికార ప్రతినిధి పదవి నుంచి ఆయనను తొలగించారు. శాంతాను సేన్ శుక్రవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. పార్టీకి లేదా ఏ నాయకుడికి వ్యతిరేకంగా తాను మాట్లాడలేదని తెలిపారు. పార్టీ అధికార ప్రతినిధి పదవి నుంచి తనను తొలగించినట్లు మీడియా ద్వారానే తెలిసిందన్నారు. ఫిరాయింపుదారులకు గౌరవం ఇస్తున్నారని, పార్టీకి అంకితమైన, నిజమైన సైనికులు ఇలాంటివి ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాను టీఎంసీతోనే ఉంటానని, ఆ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు.కాగా, మొదటి రోజు తాను చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నానని శాంతాను సేన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం తొలగించిన ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌పై గత మూడేళ్లుగా ఫిర్యాదులున్నాయని తెలిపారు. అయితే ఆరోగ్య శాఖకు సంబంధించిన వార్తలను సీఎం, ఆరోగ్య మంత్రి మమతా బెనర్జీకి ఖచ్చితంగా పంపడం లేదని ఆయన ఆరోపించారు.



# ఈ వీకెండ్‌లో వరుస సెలవులు..

# తెలుగు రాష్ట్రాల మధ్య 8 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ : ఈ వారాంతంలో వరుస సెలవుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తెలుగు రాష్ట్రాల మధ్య ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు శుక్రవారం ప్రకటించింది. నర్సాపుర్-సికింద్రాబాద్, కాకినాడ పట్టణం-సికింద్రాబాద్, కాచిగూడ-తిరుపతి మధ్య మొత్తం ఎనిమిది రైళ్లను ఏర్పాటు చేసింది.నర్సాపురం-సికింద్రాబాద్ (07175) రైలు ఆగస్టు 18న (ఆదివారం) నర్సాపుర్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 5 గంటలకు సికింద్రాబాద్ చేరుకోనుంది. అలాగే సికింద్రాబాద్-నర్సాపుర్ (07176) రైలు ఆగస్టు 19న (సోమవారం) సాయంత్రం 6.20 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నర్సాపుర్ చేరుకోనుంది. కాకినాడ టౌన్-సికింద్రాబాద్ (07177) రైలు ఆగస్టు 17, 19 తేదీల్లో రాత్రి 9 గంటలకు కాకినాడలో బయల్దేరి ఆ మరునటి రోజు ఉదయం 9.05 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది.అలాగే ఈనెల 18, 20 తేదీల్లో సికింద్రాబాద్‌లో సాయంత్రం 6.20 గంటలకు బయల్దేరనున్న సికింద్రాబాద్-కాకినాడ టౌన్ (07178) రైలు ఆగస్టు 19, 21 తేదీల్లో ఉదయాన్నే 6.30 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకోనుంది. కాచిగూడ-తిరుపతి (07455) రైలు ఆగస్టు 16న రాత్రి 10.30 గంటలకు కాచిగూడలో బయల్దేరి ఆగస్టు 17న (శనివారం) ఉదయం 10.25 గంటలకు తిరుపతి చేరుకోనుంది. అలాగే తిరుపతి- కాచిగూడ (07456) రైలు ఆగస్టు 17న తిరుపతిలో రాత్రి 7.50 గంటలకు బయల్దేరి.. మరుసటి రోజు (ఆదివారం) ఉదయం 9.30గంటలకు కాచిగూడకు చేరుకుంటుంది.కాచిగూడ టౌన్-సికింద్రాబాద్ రైలు ఆగస్టు 18న సాయంత్రం 6.30 గంటలకు కాకినాడలో బయల్దేరి మరుసటి రోజు ఉదయాన్నే 6 గంటలకు సికింద్రాబాద్‌కు చేరుకోనుంది. ఇకపోతే 07188 నంబర్ కలిగిన రైలు సికింద్రాబాద్‌లో ఆగస్టు 19న రాత్రి 9 గంటలకు బయల్దేరి మరుసటి రోజు (మంగళవారం) ఉదయం 8 గంటలకు కాకినాడ పట్టణానికి చేరుకుంటుంది.



# మమతా బెనర్జీ తక్షణమే రాజీనామా చేయాలి : చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్

కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యరాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని సిలిగురి ఎమ్మెల్యే, రాష్ట్ర అసెంబ్లీ చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ డిమాండ్ చేశారు. బెంగాల్‌లో మహిళలపై లైంగిక దాడులు నిత్యకృత్యమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.కందుని, పార్క్ స్ట్రీట్, మతిగర, చోప్రా, అరియదహ, కలియాగంజ్, హంష్‌ఖలి సహా పలు ప్రాంతాల్లో ఈ తరహా ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని నడపడంలో విఫలమయ్యారని వెల్లడవుతున్నదని చెప్పారు. ఆర్జీ కార్ ఘటన అనంతరం ఘటనా స్థలం మీడియా కంటపడకుండా సీఎం ప్రయత్నించారని ఆరోపించారు. మహిళలపై తీవ్ర నేరాలు పెచ్చుమీరుతున్నాయని, దీదీ సర్కార్ హయాంలో మహిళలకు భద్రత కరవైందని వ్యాఖ్యానించారు. నిందితులను పట్టుకున్నా వారిని కఠినంగా శిక్షించడం లేదని ఆరోపించారు. ఇక కోల్‌కతాలోని ఆర్జీ కార్ మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో వైద్యురాలి హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా సిలిగురిలో బీజేపీ నేతలు, కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు.




# ఎంవీఏ సీఎం అభ్యర్థిని ప్రకటించాలి : ఉద్ధవ్ ఠాక్రే

న్యూఢిల్లీ: ఈ ఏడాది చివరిలో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష మహా వికాస్ అఘాది (ఎంవీఏ) సన్నద్ధమవుతున్నది. ఏక్‌నాథ్ షిండే సర్కార్‌పై ప్రజల్లో నెలకొన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకుని అధికారంలోకి రావాలని పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికలకు సీఎం అభ్యర్థిని ప్రకటించి ఆపై ప్రచారానికి శ్రీకారం చుట్టాలని శివసేన (ఉబ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే విపక్ష కూటమికి పిలుపు ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్, శరద్ పవార్ ఎన్సీపీ ప్రకటించే సీఎం అభ్యర్థికి తమ పార్టీ భేషరతుగా మద్దతు ఇస్తుందని ఠాక్రే స్పష్టం చేశారు. ఎంవీఏ సమావేశంలో ఠాక్రే ఈ విషయాన్ని నొక్కిచెప్పారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ ఎన్నికల్లో ఎంవీఏ పోరాడుతుందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఎంవీఏ సీఎం అభ్యర్థిని ప్రకటించాలని, పృథ్వీరాజ్ చవాన్ లేదా శరద్ పవార్ సీఎం పదవికి వారి ప్రతిపాదనను ప్రకటిస్తే వారికి తాము భేషరతుగా మద్దతిస్తామని ఠాక్రే స్పష్టం చేశారు. అత్యధిక సీట్లు గెలిచిన పార్టీ నుంచి సీఎం అభ్యర్థిని ప్రకటించాలనే పద్ధతిని గతం నుంచి అనుసరించడం జరుగుతున్నదని చెప్పారు. గత కూటముల్లోనూ తాము ఇదే ఫార్ములా అనుసరించామని గుర్తుచేశారు. పార్టీ గుర్తును ఏక్‌నాథ్ షిండే శివసేన దక్కించుకోవడంపై ఠాక్రే స్పందిస్తూ వారు నా 'విల్లుబాణం' చిహ్నాన్ని దొంగిలించినా, నేను వారి వెన్నులో మంట పెట్టడానికి 'లైటింగ్ టార్చ్'ని గుర్తుగా తీసుకున్నానని చెప్పారు.



# కుంకుడు సాగుతో లక్షల ఆదాయం



నల్గొండ, ఆగస్టు 16 (న్యూస్ పల్స్)టా ఒకేరకమైన పంటలు సాగు చేయడం వలన దిగుబడి తగ్గుపోతోంది. దీంతో దిగుబడి కోసం రైతులు ఇష్టానుసారం రసాయన మందులు వాడడంతో భూమి నిస్సారం అవుతోంది. దీంతో సాగులో నష్టాలు వస్తున్నాయని చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కొందరు సాగు వదిలేసి ఇతర పనులు చూసుకుంటున్నారు. పట్టణాలకు వలస పోతున్నారు. ఈ తరుణంలో కొంతమంది రైతుల వినూత్న పద్ధతిలో పంటలు సాగుచేస్తూ లాభాలు గడిస్తున్నారు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో, తక్కువ మోతాదులో ఎరువులు వాడి ఎక్కువ దిగుబడి, లాభాలు ఆర్జిస్తున్నారు. వ్యవసాయాధికారుల సహకారం, సాంకేతిక పరిజ్ఞానంతో పంటల పండిస్తున్నారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. నల్గొండ జిల్లాకు చెందిన రైతు నీటి వసతి అంతగా లేని తన పొలంలో సంప్రదాయ పంటలకు భిన్నంగా వ్యవసాయం చేస్తున్నాడు. నీటి వసతి లేదని సాగును వదిలేసే రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. కరువు ప్రాంతంలో ఆయన చేపట్టిన వినూత్న ప్రయోగం.. ఇప్పుడు వారి ఇంట సిరులు కురిపిస్తుంది. సుమారు 33 ఏళ్లుగా ఆదాయం పొందుతున్నాడు. అది కూడా ఎకరాకు రూ.13 లక్షలు. ఎక్కువ సాగుభూమి ఉండి తక్కువ నీటి వసతి ఉన్న రైతులు చాలా మంది తమ పొలాలను బీడుగా వదిలేస్తారు. నల్గొండ జిల్లా రైతు లోకసాని పద్మారెడ్డి మాత్రం నీటి వసతి లేకపోయినా ఎకరాకు కేవలం రూ.5 వేల పెట్టుబడితో 33 ఏళ్లుగా ఎకరాకు రూ.13 లక్షల ఆదాయం పొందుతున్నాడు. 12 ఎకరాల్లో పంట పండిస్తూ భారీగా ఆదాయం పొందుతున్నాడు. 33 ఏళ్ల క్రితం 12 ఎకరాల్లో 1,200 కుంకుడు మొక్కలు నాటాడు పద్మారెడ్డి. అప్పుడు అందరు ఆయనను పిచ్చివాడిలా చూశారు. కానీ ఇప్పుడు అదే కుంకుడు తోట మీద ఆయన లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం చూసి నోరె వెల్లబెడుతున్నారు.పద్మారెడ్డి 1991 లో నీటి వసతి పెద్దగా లేని తన 12 ఎకరాల వ్యవసాయ భూమిలో 1,200 కుంకుడు మొక్కలు నాటించాడు. ఇందుకు ఎకరాకు రూ.5 వేల చొప్పున ఖర్చు చేశాడు. వీటి సాగుకు పెద్దగా నీటి అవసరం లేదు. అందుకే పద్మారెడ్డి ఈ ఆలోచన చేశారు. ఆ చెట్లు పెరిగి పెద్దయి నాలుగేళ్ల తర్వాతి నుంచే దిగుబడి ఇవ్వడం మొదలైంది. ఒక్కసారి నాటిన వీఇని మూడు నాలుగేళ్లు శ్రద్ధగా కాపాడుకున్నాడు. ఆ తర్వాత నుంచి అతను ఊహించని విధంగా ఆదాయం వస్తోంది.కుంకుడు సాగులో పద్మారెడ్డి 33 ఏళ్ల అనుభవం గడించాడు.

సాగు విధానం గురించి ఆయన చాలా మందికి సూచనలు చేస్తున్నారు. మొక్కల మధ్య 20చీ20 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలంటున్నాడు. వీటికి డ్రిప్‌తో నీటిని అందిస్తే సరిపోతుంది అంటున్నాడు. అంతేకాక కుంకుడు చెట్ల మధ్య తొలి మూడేళ్లు బొప్పాయి, మునగ, జామ వంటి పంటలు వేసుకుంటే రైతుకు అదనపు ఆదాయం వస్తుంది అంటున్నారు. పంట వేసిన నాలుగో ఏట నుంచి 20?30 కిలోల కాపు ప్రారంభమవుతుందన్నారు. ఐదేళ్ల తర్వాత పూత దశలో నీరు ఇస్తే చాలు. మంచి దిగుబడి వస్తుందని తెలిపారు పద్మారెడ్డి.ఏటా కుంకుడు పంట నవంబర్ ? డిసెంబర్ నెలల మధ్య పూతకు వస్తుంది.

# నా కొడుకు అమాయకుడు.. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు : మాజీ మంత్రి జోగి రమేశ్



అమరావతి : రాజకీయాల్లో విశ్వసనీయత ఎంతో అవసరమని , ఎవరికి కూడా అధికారం శాశ్వతం కాదని చంద్రబాబు గుర్తు పెట్టుకోవాలని మాజీ మంత్రి జోగి రమేశ్ సూచించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు. అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా కొనుగోలు చేయలేదని, కావాలంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్, సత్యప్రసాద్ వద్దకు వెళ్లి స్వయంగా తానే వివరిస్తానని పేర్కొన్నారు.కక్ష ఉంటే నాపై తీర్చుకోవాలని, అమాయకుడైన నా కొడుకుపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం దారుణమని ఆరోపించారు. వైఎస్ జగన్‌పై టీడీపీ నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడడంతో నిరసన తెలిపేందుకు వెళితే నాపై దాడి చేసి, మళ్లీ నా మీదనే కేసు పెట్టారని వెల్లడించారు. రాజకీయాల్లో విలువల గురించి మాట్లాడే చంద్రబాబు కు, కూటమి నేతలకు విలువ లేదని దుయ్యబట్టారు. ఏపీ ప్రజలు కూటమికి అసెంబ్లీలో భారీ మెజారిటీ ఇచ్చారని, ఇచ్చిన సమయాన్ని ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి వినయోగించుకోవాలని సూచించారు. అభం, శుభం తెలియని నా కొడుకుపై అక్రమ కేసులు పెట్టడం సరైనది కాదని అన్నారు. రేపు మళ్లీ అధికారంలోకి వస్తామన్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు.

# బాలిక అబార్షన్ కేసులో వైద్యశాఖ సీరియస్.. శ్రీ శ్రీనివాస క్లినిక్ సీజ్



హైదరాబాద్ : గిరిజన బాలిక అబార్షన్ కేసునువైద్యశాఖ సీరియస్‌గా తీసుకుంది. అబార్షన్ చేసిన క్లినిన్‌ను సీజ్ చేసింది. వివరాల్లోకి వెళ్తే..రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీనివాస క్లినిక్‌ను శుక్రవారం మధ్యాహ్నం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సీజ్ చేశారు. 13 ఏళ్ల గిరిజన మైనర్ బాలిక గర్భం దాల్చిన ఘటనలో అబార్షన్ చేసిన క్లినిక్ వైద్యుడు డాక్టర్ రంజిత్ వ్యవహారంపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ క్లినిక్ ను సీజ్ చేశారు. కాసేపటి క్రితం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సైతం ఈ ఘటనపై స్పందించారు.సభ్య సమాజానికి తలవంపులు తెచ్చే విధంగా ఉన్న మైనర్ అబార్షన్ సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా సంచ లనం రేకెత్తించిన విషయం విధితమే. అయితే గత మూడు రోజులుగా మీడియాలో ఈ ఘటనపై తీవ్ర దుమా రం రేగుతుంది. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆలస్యంగా స్పందించినప్పటికి చర్యల నిమిత్తం సీజ్ చేసిన ట్లు తెలిపారు. కాగా, ఆయుర్వేదిక్ డాక్టర్‌గా అనుమతి తీసుకున్న రంజిత్ అల్లోపతి వైద్యం చేస్తున్నారు. అలాగే శ్రీలక్ష్మి మెడికల్ హాల్ పేరిట లోపల శ్రీ శ్రీనివాస క్లినిక్ ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధం. మరి ఇన్ని రోజులు అధికారులు అతనిపై ఎందుకు చర్యలు తీసుకోలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్ : ఐఎంఎఫ్

: భారత్ వృద్ధి రేటు ఆశించిన దాని కన్నా మెరుగ్గా ఉందని, 2027 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని ఐఎంఎఫ్ తొలి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గీతా గోపీనాథ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ అంచనాలకు మించి వృద్ధి రేటు నవెూదు చేసిందని అన్నారు. ప్రైవేట్ వినిమయం కూడా పుంజుకుంటున్నదని పేర్కొన్నారు.రుతుపవనాలు ఆశాజనకంగా ఉండటంతో 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారత్ వృద్ధి రేటు అంచనాను 7 శాతంగా ఐఎంఎఫ్ అంచనా వేసింది. ఆర్థిక సర్వేలో కేంద్ర ప్రభుత్వం అంచనాలు 6.5 శాతం కంటే ఐఎంఎఫ్ వృద్ధి రేటు అంచనా అధికం కావడం గమనార్హం. 2027 నాటికి భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత ఏడాది ప్రైవేట్ వినిమయ వృద్ధి 4 శాతం కాగా, గ్రామీణ వినిమయంలో పెరుగుదలతో ఈ ఏడాది ప్రైవేట్ వినిమయం మెరుగవుతుందని అంచనా వేస్తున్నామని గీతా గోపీనాథ్ పేర్కొన్నారు.ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు వివరాలు వెల్లడించారు. ద్విచక్ర వాహన విక్రయాలు, కన్జూమర్ గూడ్స్ విక్రయాలు ఊపందుకోవడం గమనించవచ్చని చెప్పారు. రుతుపవనాలు సానుకూలంగా ఉండటంతో పంటల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ ఆదాయాలు పెరిగితే గ్రామీణ వినిమయం ఊపందుకుంటుందని చెప్పారు. ఈ కారణాలతో తాము భారత వృద్ధి రేటును అప్‌గ్రేడ్ చేశామని గీతా గోపీనాథ్ వివరించారు.



# సినిమా తీరు

## 'ఆయ్' మూవీ రివ్యూ



నటీనటులు: నార్నె నితిన్-నయన్ సారిక-రాజ్ కుమార్ కసిరెడ్డి-అంకిత్ కోయ-మైమ్ గోపి-వినోద్ కుమార్ తదితరులు సంగీతం: రామ్ మిరియాల-అజయ్ అరసాల నేపథ్య సంగీతం: అజయ్ అరసాల ఛాయాగ్రహణం: సమీర్ కళ్యాణి నిర్మాతలు: బన్నీ వాసు-విద్య కొప్పినీడి దర్శకత్వం: అంజి కె.మణిపుత్ర 'మ్యాడ్' మూవీతో సైలెంటుగా టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చేశాడు జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్. అందులో ముగ్గురు హీరోల్లో ఒకడిగా కనిపించిన నితిన్.. ఇప్పుడు సోలో హీరోగా 'ఆయ్' మూవీ చేశాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్-2 ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేయడం విశేషం. కొత్త దర్శకుడు అంజి.కె.మణిపుత్ర రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి. కథ: కార్తీక్ (నార్నె నితిన్) అమలాపురం కుర్రాడు. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసే అతను.. కరోనా సమయంలో ఇంటి నుంచే పని చేయడం కోసం తన ఊరికి వచ్చేస్తాడు. అక్కడ ఓవైపు పని చేసుకుంటూనే.. తన చిన్న నాటి స్నేహితులైన సుబ్బు (రాజ్ కుమార్ కసిరెడ్డి).. హరి (అంకిత్ కోయ)లతో కలిసి సరదాగా గడిపేస్తుంటాడు. కొన్ని రోజుల తర్వాత కాలేజీ స్టూడెంట్ అయిన పల్లవి (నయన్ సారిక)తో అతను ప్రేమలో పడతాడు. తర్వత పల్లవి కూడా అతణ్ని ప్రేమిస్తుంది. ఇక పెళ్లే తరువాయి అనుకున్న సమయంలో పల్లవికి వేరే అబ్బాయితో పెళ్లిచూపులు అవుతాయి. ఆ పెళ్లికి పల్లవి కూడా ఓకే చెప్పేయడంతో కార్తీక్ షాకవుతాడు. ఇంతకీ పల్లవి మనసు మారిపోవడానికి కారణమేంటి.. ఆమెను దక్కించుకోవడానికి కార్తీక్ ఏం చేశాడు.. చివరికి వీళ్లిద్దరూ కలిశారా లేదా అన్నది మిగతా కథ. కథనం-విశ్లేషణ: తెలుగు సినిమాల్లో బహుశా ప్రపంచంలో మరే భాషలోనూ కామెడీ వర్ధిల్లి ఉండదు అంటే అతిశయోక్తి కాదు. ఒకే సినిమాలో పది మందికి పైగా కమెడియన్లను పెట్టి నాన్ స్టాప్ కామెడీతో ప్రేక్షకులను ఉక్కిరి బిక్కిరి చేసిన దర్శకులు చాలామందే ఉన్నారు మన తెలుగు సినిమాలో. జంధ్యాల.. ఈవీవీ సత్యనారాయణ.. రేలంగి నరసింహారా?వు లాంటి ముందు తరం దిగ్గజాల వారసత్వాన్ని తర్వాతి దర్శకులు కూడా చాలా ఏళ్ల పాటు బాగానే కొనసాగించారు. కానీ గత దశాబ్ద కాలంలో మాత్రం తెలుగు కామెడీ ప్రమాణాలు పడిపోతూ వస్తున్నాయి. ఓవైపు కామెడీ డైరెక్టర్లు-రైటర్లు ప్రభావం కోల్పోతూ వస్తే.. మరోవైపు జబర్దస్త్ పుణ్యమా అని సినిమా కామెడీ చెల్లని కాసుగా మారిపోయింది. దీంతో కామెడీ స్టైల్ మార్చుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే 'డంబ్'.. 'కేర్ ఫ్రీ' క్యారెక్టర్లను పెట్టి 'జాలీ'గా అనిపించే కామెడీ చేయడం ఇప్పుడు ట్రెండుగా మారుతోంది. 'జాతిరత్నాలు'.. 'మ్యాడ్' లాంటి సినిమాలు ఈ కోవకే చెందుతాయి. వాటిలో పాత్రలు చాలా వరకు ఎర్రిమాలోకాల్లా అనిపిస్తాయి. అంతే కాక ప్రపంచం ఏమైపోయినా తమ దారి తమదే అన్నట్లుగా కేర్ ఫ్రీ యాటిట్యూడ్ తో నడిచిపోతుంటాయి. ఓవర్ ఎమోషన్లు.. డ్రామా ఏమీ లేకుండా ఫన్నీ యాటిట్యూడ్ తో నవ్వులు పండిస్తుంటాయి ఈ చిత్రాల్లోని పాత్రలు. 'ఆయ్' కూడా ఆ కోవకు చెందిన సినిమానే. కాకపోతే పైన చెప్పుకున్న చిత్రాలకు భిన్నంగా గోదావరి బ్యాక్ డ్రాప్ లో.. ఒక పల్లెటూరిలో నడిచే కథ ఇది. రెండు గంటల 20 నిమిషాల నిడివిలో అసలు బోర్ అన్నదే లేకుండా 95 శాతం సినిమాలో నవ్వులు పండిస్తూ.. చివర్లో చిన్న ఎమోషనల్ టచ్ ఇచ్చి మంచి ఫీల్ తో థియేటర్ల నుంచి ప్రేక్షకులను బయటికి పంపిస్తుంది. 'జాతిరత్నాలు'.. 'మ్యాడ్' సినిమాల్లో మాదిరే ముగ్గురు స్నేహితులు కలిసి చేసే అల్లరే 'ఆయ్'కు ప్రాణం. కాకపోతే ఆ రెండు చిత్రాలతో పోలిస్తే దీన్ని భిన్నంగా నిలిపేది గోదావరి నేపథ్యం. అక్కడి భాష.. యాస.. మనుషుల తీరు మీద దర్శకుడికి మంచి అవగాహనే ఉన్నట్లుంది. అందుకే పాత్రలు చాలా సహజంగా.. వారి మధ్య సంభాషణలు భలే చమత్కారంగా అనిపిస్తాయి. ముగ్గురు కుర్రాళ్ల అల్లరి.. మధ్యలో ఓ అమ్మాయితో హీరో ప్రేమాయణం.. ఈ ప్రేమలో ఓ సమస్య.. దానికి పరిష్కారం.. ఇలా చాలా సింపుల్ లైన్లో నడిచిపోయే సినిమా ఇది. మామూలుగా ప్రేమకు ప్రధానంగా అడ్డొచ్చేది కులం. ఈ సినిమాలోనూ అంతే. అలా అని ఆ టాపిక్ ను దర్శకుడు యమ సీరియస్ గా డీల్ చేసి.. కులం అడ్డుగోడల గురించి క్లాసులేమీ పీకేయలేదు. స్నేహానికి కులం అడ్డు కాదు.. కానీ ప్రేమకు-పెళ్లికి మాత్రం అది అడ్డు కానంతగా సమాజం మారలేదు.. ఎప్పటికీ మారదు కూడా అంటూ కథానాయికతో చాలా వాస్తవికమైన డైలాగ్ చెప్పించాడు దర్శకుడు. అంతే కాక హీరోను తన కులం అనుకుని ప్రేమించి.. అతను వేరే కులం అని తెలుసుకుని.. తనంటే ఇష్టం ఉన్నా సరే తండ్రి ఒప్పుకునే అవకాశం లేదు కాబట్టి.. తేడా వస్తే అతణ్ని చంపించేస్తాడని తెలిసి ఆమె తన ప్రేమను చంపేసుకోవడం కూడా చాలా రియలిస్టిగ్గా కొత్తగా అనిపిస్తుంది. కథల్లో కులం టాపిక్ రాగానే పాత్రలతో ఎక్కడలేని ఆదర్శాలు మాట్లాడించేసి నాటకీయత పెంచేస్తుంటారు దర్శకులు. కానీ ఈ సినిమాలో దర్శకుడు ఆ టాపిక్ ను డీల్ చేసిన విధానం మాత్రం చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది. అదేంటన్నది తెర మీదే చూడాలి. ఇక 'ఆయ్' మూవీకి మేజర్ హైలైట్ అయిన ముగ్గురు ప్రధాన పాత్రధారుల అల్లరి గురించి మాట్లాడాలి. సినిమాకు హీరో నార్నె నితినే కానీ.. కామెడీలో మాత్రం లీడ్ రోల్ రాజ్ కుమార్ కసిరెడ్డినే. ఇప్పటిదాకా చిన్న చిన్న పాత్రల్లో తన ప్రత్యేకతను చాటుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్.. 'ఆయ్'లో చెలరేగిపోయాడు. ఐదేళ్ల పాటు ఓ అమ్మాయిని ప్రేమించి.. కొన్ని రోజుల ముందు అదే అమ్మాయికి లైనేయడం మొదలుపెట్టిన తన ఫ్రెండుకి తన లవర్ని త్యాగం చేసే పాత్రలో అతను చేసిన కామెడీ చాన్నాళ్లు గుర్తుండిపోతుంది. కేవలం ఈ ప్రేమ-త్యాగం అనే కాన్సెప్ట్ చుట్టూనే దాదాపు గంట కామెడీ నడుస్తుంది సినిమాలో. కానీ ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టించకుండా ఆ కామెడీని పండించడంలో దర్శకుడి రైటింగ్-టేకింగ్.. గోదావరి స్టైల్లో సాగిన రాజ్ కుమార్ పర్ఫెక్ట్ కామెడీ టైమింగ్.. మిగతా ఇద్దరు నటుల సహకారం కీలక పాత్ర పోషించాయి. పంచుల మీద పంచులు వేస్తూ.. ఒక జోక్ ను ఎంజాయ్ చేసేలోపే ఇంకోటి వదులుతూ ముగ్గురు మిత్రుల బృందం ప్రేక్షకులను నాన్ స్టాప్ నవ్వుల్లో ముంచెత్తుతుంది. అలా అని సిచువేషన్లు.. సన్నివేశాలు ఏమంత ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఎప్పుడూ చూసే సీన్లే అయినా.. కామెడీ మంచి టైమింగ్ లో సాగిపోవడంతో నవ్వులకు ఢోకా ఉండదు. రొమాంటిక్ ట్రాక్ సైతం సరదాగా.. హాయిగా సాగిపోతుంది. మధ్య మధ్యలో మంచి పాటలు వచ్చిపోతుంటాయి.

## సినిమా షూటింగ్ ల్లో నయనతార!



లేడీ సూపర్ స్టార్ కొత్త ప్రాజెక్ట్ లకు కమిట్ అవుతోన్న జోరు గురించి చెప్పాల్సిన పనిలేదు. ఆన్ సెట్స్ లో ఉన్న లైనప్ తో సంబంధం లేకుండా అమ్మడు సంతకాలు చేస్తోంది. లేడీ ఓరియేంటెడ్ అంటూ వచ్చిన ఏ కథని విడిచి పెట్టడం లేదు. శ్రద్దగా వింటుంది. నచ్చితే ఒకే చెబుతుంది. నచ్చకపోతే మార్పులు కోరుతుంది. అంతేగానీ ప్రాజెక్ట్ మాత్రం చేజారనివ్వడం లేదు.బాక్సాఫీస్ వద్ద సోలోగా సత్తా చాటాలి...తానో బ్రాండ్ అని ప్రూవ్ చేయాలి అన్న కోణంలో అమ్మడు వద్దకు వచ్చిన ఏ కథని వదలడం లేదు. ఇదంతా ఒక వెర్షన్ అయితే ప్రస్తుతం ఆన్ సెట్స్ లో ఎన్ని సినిమాలున్నాయో తెలిస్తే షాక్ అవ్వాల్సిందే. ఆరు కాదు..ఏడు కాదు..ఎనిమిది కాదు..ఏకంగా 11 సినిమా షూటింగ్ ల్లో ఏకకాలం పాల్గొంటుంది.తమిళ్, మలయాళం, కన్నడ భాషలు కలిపితే ఇంత లెక్క తేలింది. టెస్ట్ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తి చేసింది. 'మన్నాగట్టె సిన్స్ 1960','డియర్ స్టుండెట్స్', 'మమ్ముట్టి జీవీఎమ్ ఫిల్మ్', 'తని ఒరువన్-2', 'ఎన్టీ 81', 'గుడ్ బ్యాడ్ అగ్లీ', 'విష్ణు యదువన్ సినిమా', 'టాక్సిక్', 'మోకుత్తై అమ్మాన్ -2', 'సర్జన్ కె.ఎమ్ ఫిల్మ్', 'మహారాణి' చిత్రాలు చేస్తోంది. ఇవన్నీ కూడా ఆన్ సెట్స్ లో ఉన్నాయి.వాటికి కేటాయించిన కాల్షీట్ల ప్రకారం షూటింగ్ లకు హాజరవుతుంది. 'టెస్ట్' ని తీసేస్తే 11 సినిమాలు సెట్స్ లో కనిపిస్తున్నాయి. అంటే నయనతార ఎంత కమిట్ మెంట్ తో పనిచేస్తుందో ఇక్కడే అర్దమవుతుంది. ఇవిగాక దొరికిన ఖాళీ సమయాన్ని కొత్త కథలు వినడానికి కేటాయిస్తుంది. అలా లాక్ చేసిన సినిమాలు కూడా మూడు నాలుగు ఉన్నాయి. అవన్నీ కూడా లేడీ ఓరియేంటెడ్ చిత్రాలే.తాజాగా 'మహారాజా' దర్శకుడు నిథిలన్ స్వామినాథన్ వినిపించిన స్టోరీని సైతం లాక్ చేసిందని సమాచారం. ప్రస్తుతం ఇన్ని సినిమాలు చేస్తోన్న ఏకైక హీరోయిన్ నయనతార మాత్రమే. దేశంలో ఇంకే హీరోయిన్ ఇన్ని సినిమాలతో ఇంత బిజీగా లేదు.

## అందానికే మరో అందం....






## చెన్నై రిటైన్షన్ లిస్టులో ఆరుగురు.. జాబితాలో షాకింగ్ పేర్లు.. వాళ్లకు బిగ్ షాక్..




2024లో చెన్నై సూపర్ కింగ్స్ (ఊఖ) మరోసారి అద్భుత ప్రదర్శన చేసింది. కానీ, ప్లేఆఫ్స్‌లో చోటు కోల్పోయింది. ఇప్పుడు జట్టు తదుపరి సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభించింది.ఎఖఒ 2025కి ముందు మెగా వేలం నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, చెన్నై సూపర్ కింగ్స్ తమ జట్టు నుంచి చాలా మంది ఆటగాళ్లను తొలగించవలసి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఏ జట్టు అయినా కేవలం నలుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకోవచ్చు. అయితే, ఈ సంఖ్యను పెంచడంపై బీసీసీఐ, ఐపీఎల్ జట్ల మధ్య చర్చలు జరుగుతున్నాయి. గరిష్టంగా ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకునేందుకు జట్లు అనుమతి ఉంటుందని తెలుస్తోంది. ఇది కాకుండా, రైట్ టు మ్యాచ్ (ఖీఓ) ఎంపికను కూడా పొందవచ్చు. వేలం సమయంలో ఖీఓ కూడా ఉపయోగించనున్నారు.చెన్నై మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ గురించి ఊహాగానాలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇది అభిమానుల, నిపుణుల మదిలో అనేక ప్రశ్నలను లేవనెత్తింది. అయితే, ధోనీని ఎలాగైనా తమ వద్దే ఉంచుకోవాలని ఊఖ జట్టు భావిస్తోంది. అలాగే, ఊఖ జట్టుకు వెన్నెముకగా ఉన్న చాలా మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లను కలిగి ఉంది. వారిని తదుపరి సీజన్‌కు కొనసాగించవచ్చు. ఐపీఎల్ జట్లకు 6 ఆప్షన్లు ఇస్తే చెన్నై జట్టు ఈ ఆటగాళ్లను రిటైన్ చేసుకోవచ్చు. వారెవరో ఓసారి చూద్దాం..రుతురాజ్ గైక్వాడ్: ధోనీ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అతను జట్టుకు అత్యంత ముఖ్యమైన బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. అతనిని నిలుపుకోవడం చాలా ముఖ్యం. ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ 2380 పరుగులు చేశాడు. అతను 41.75 సగటు, 136.86 స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేశాడు. రుతురాజ్ పేరిట 2 సెంచరీలు కూడా ఉన్నాయి.రవీంద్ర జడేజా: చెన్నై జట్టులోని అత్యంత ముఖ్యమైన సభ్యులలో రవీంద్ర జడేజా ఒకరు. అతను అద్భుతమైన ఆల్ రౌండర్ మాత్రమే కాదు, జట్టు నాయకత్వ సమూహంలో కూడా సభ్యుడిగా ఉన్నాడు. అతని ఆల్ రౌండ్ సామర్థ్యం అతన్ని ఊఖకి అవసరమైన ఆటగాడిగా చేసింది. ఐపీఎల్‌లో 240 మ్యాచుల్లో 2959 పరుగులు చేశాడు. 160 వికెట్లు కూడా తీశాడు.శివమ్ దూబే: తుఫాన్ బ్యాటింగ్‌కు ప్రసిద్ధి చెందిన శివమ్ దూబే ఊఖ తరపున ఆడుతున్నప్పుడు అద్భుత ప్రదర్శన చేశాడు. అతను శక్తివంతమైన బ్యాట్స్‌మెన్. జట్టు మిడిల్ ఆర్డర్‌కు బలాన్ని అందిస్తున్నాడు. ఐపీఎల్ 2024లో శివమ్ భారీ సిక్సర్లు కొట్టాడు. చెన్నై జట్టు అతడిని ఎలాగైనా అట్టిపెట్టుకోవాలనుకుంటోంది. శివమ్ ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 65 మ్యాచ్‌లు ఆడాడు. ఈ కాలంలో, అతను 30.04 సగటు, 146.68 స్ట్రైక్ రేట్‌తో 1502 పరుగులు చేశాడు. అతని పేరిట 101 సిక్సర్లు కూడా ఉన్నాయి. శివమ్ 5 వికెట్లు తీశాడు.ఎతిష పతిరన: శ్రీలంకకు చెందిన మతిష పతిరన ఒక యువ, ప్రతిభావంతుడైన బౌలర్. అతను ఊఖ కోసం చాలా ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. జట్టు బౌలింగ్ దాడిని బలోపేతం చేశాడు. అతని యాక్షన్ గ్రేట్ బౌలర్ లసిత్ మలింగలా ఉంది. పతిరానాపై ధోనీకి చాలా నమ్మకం ఉంది. సీఎస్‌కేకి వచ్చిన తర్వాతే అతని కెరీర్ ఊపందుకుంది. పతిరణ 20 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 34 వికెట్లు తీశాడు.రచిన్ రవీంద్ర: న్యూజిలాండ్ తుఫాన్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ రచిన్ రవీంద్ర 2024లో తొలిసారిగా ఐపీఎల్‌లో పాల్గొన్నాడు. తొలి ఓవర్లలో వేగంగా పరుగులు చేయడంలో ఫేమస్ అయిన రచిన్ రవీంద్ర.. తాను లాంగ్ రేస్ హార్స్ అని నిరూపించుకున్నాడు. రచిన్ 10 ఎఖఒ మ్యాచ్‌ల్లో 22.2 సగటుతో 160.87 స్ట్రైక్ రేట్‌తో 222 పరుగులు చేశాడు. చెన్నై జట్టు ఎప్పుడూ టాప్ ఆర్డర్‌లో లెఫ్ట్ ఆర్మ్ బ్యాట్స్‌మెన్‌కే ప్రాధాన్యతనిస్తుంది. మైఖేల్ హస్సీ, పార్థివ్ పటేల్, డెవాన్ కాన్వే ఈ జాబితాలో చేరారు. ఆ సీక్వెన్స్‌ని రచిన్ రవీంద్ర చాలా కాలం కొనసాగించవచ్చు.మహేంద్ర సింగ్ ధోని: చివరగా, జట్టులోని అత్యంత ముఖ్యమైన ఆటగాడి గురించి మాట్లాడుకుందాం. ఐపీఎల్‌లో చెన్నైని 5 సార్లు విజయతీరాలకు చేర్చిన కెప్టెన్ ధోని గతేడాది కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఈ బాధ్యతను రుతురాజ్‌కు అప్పగించాడు. ధోనీకి 43 ఏళ్లు. అతను ఐపీఎల్‌లో మాత్రమే ఆడుతున్నాడు. ఇటీవలి కాలంలో అతని ఫిట్‌నెస్ కూడా బాగా లేదు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో మోకాళ్ల సమస్యలతో ఇబ్బంది పడుతున్నాడు.

## జీతంతో జీవితం మారుతుందా..?

ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు సగటు ఉద్యోగికి ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పోలిస్తే జీతం పెరుగేదల అనేది చాలా తక్కువుగా ఉంటుంది. దీన్ని వల్ల ప్రతి ఉద్యోగి కుటుంబం గడవక ఇబ్బందులు పడుతూ ఉంటారు. భారతీయ కార్మికులు పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కోవడంతో పాటు నలుగురి గౌరవం కోసం అధిక జీతాలతోనే సాధ్యం అని నమ్ముతున్నారు. మెజారిటీ ఉద్యోగులకు సంపాదన లేమి అనేది ఒక క్లిష్టమైన సమస్యగా మిగిలిపోయిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి.ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు సగటు ఉద్యోగికి ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పెరుగుతున్న నిత్యావసరాల ధరలతో పోలిస్తే జీతం పెరుగేదల అనేది చాలా తక్కువుగా ఉంటుంది. దీన్ని వల్ల ప్రతి ఉద్యోగి కుటుంబం గడవక ఇబ్బందులు పడుతూ ఉంటారు. భారతీయ కార్మికులు పెరుగుతున్న జీవన వ్యయాలను ఎదుర్కోవడంతో పాటు నలుగురి గౌరవం కోసం అధిక జీతాలతోనే సాధ్యం అని నమ్ముతున్నారు. మెజారిటీ ఉద్యోగులకు సంపాదన లేమి అనేది ఒక క్లిష్టమైన సమస్యగా మిగిలిపోయిందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల ఓ నివేదిక ప్రకారం భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో ఫ్లెక్సిబిలిటీ ఒక ముఖ్యమైన సమస్యగా మారింది. వ్యాపార అవసరాలతో పాటు ఉద్యోగి ప్రాధాన్యతలు రెండింటికి అనుగుణంగా హైబ్రిడ్ వర్క్ మోడల్‌లు, విధానాలను అమలు చేయడంలో యజమానులు సవాళ్లను ఎదుర్కొంటున్నారని నిపుణులు వివరిస్తున్నారు. ఇటీవల ఓ కంపనీ 37 దేశాల్లోని 50,000 మంది నైపుణ్యం కలిగిన వైట్ కాలర్ నిపుణుల నుంచి అభిప్రాయాన్ని సేకరించింది. ఇందులో భారతదేశం నుంచి 3,000 మందికి పైగా పాల్గొన్నారు. 2024లో 94 శాతం మంది భారతీయ ఉద్యోగులు కొత్త ఉద్యోగాలను అన్వేషించడానికి సిద్ధంగా ఉన్నారని తేలింది. అందువల్ల యజమానులు పోటీ వేతనాలకు మించి వెళ్లాల్సిన అవసరం ఉందని నివేదిక పేర్కొంది. అత్యుత్తమ ప్రతిభను విజయవంతంగా ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి సానుకూల ఆఫీస్ కల్చర్‌ను పెంపొందించడంతో పాటు వారి నైపుణ్యత, వైవిధ్యం, ఈక్విటీ వంటి విస్తృత అంశాలపై కూడా దృష్టి పెట్టాలని సూచించింది. ముఖ్యంగా రిక్రూట్‌మెంట్ వ్యూహం కేవలం పోటీ వేతనాలను అందించడం కంటే




ఎక్కువ అవసరని నిపుణులు వివరిస్తున్నారు. ఇది బలమైన కంపెనీ సంస్కృతిని పెంపొందించడంతో పాటు మరియు అగ్రశ్రేణి ప్రతిభను సమర్థవంతంగా ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తుందని పేర్కొన్నారు. కార్యాలయ వివక్షను నివేదించడంలో భారతదేశం ఏపీఏషీ ముందుంది. 47 శాతం మంది ఉద్యోగులు కార్యాలయ వివక్షను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంటే ఏపీఏసీ కంటే సగటు 31 శాతం ఎక్కువగా ఉంది. అయినప్పటికీ 45 శాతం మంది ఉద్యోగులు ఇప్పటికీ ఇలాంటి సంఘటనలను అధికారికంగా నివేదించడంలో అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 28 శాతం సంస్థలు ఇలాంటి నిలుపుదల సవాళ్లను నివేదించాయి. ఇది భారతీయ కంపెనీలపై అధిక ఒత్తిడిని సూచిస్తుంది. అన్ని వయస్సుల మధ్య ఉన్నత స్థాయి ఉద్యోగ సంతృప్తిని కొనసాగించడానికి సంస్థలు విభిన్న ప్రాధాన్యతలను అర్థం చేసుకుని పరిష్కరించాలని వెల్లడిస్తున్నాయి. వివిధ రంగాలలో 26 శాతం మంది భారతీయ యజమానులు రిక్రూట్‌మెంట్ సవాళ్లను నివేదించగా 25 శాతం మంది నిలుపుదలలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భారతీయ ఆరోగ్య సంరక్షణ రంగంలోని 31 శాతం సంస్థలు రిక్రూట్‌మెంట్ సవాళ్లను ఎదుర్కొంటున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.